యువజన సంఘాలకు చెందిన సభ్యులు రాజకీయాలలో తలదూర్చకుండా సేవా కార్యక్రమాలను చేపట్టి గ్రామీణాభివృద్ధికి పాటుపడాలని ఆర్మూర్ శాసన సభ్యుడు శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి యువజనులకు సలహా ఇచ్చారు.

బీంగల్ తాలూకా పోతుమారు గ్రామంలో సుభాష్ బాలానంద సంఘాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి బీంగల్ తాలూకా కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ ఎస్. రాంరెడ్డి అధ్యక్షత వహించారు.

## శ్రమదానంతో కంకరరోడ్

నిజామాబాదు, ఫిబ్రవరి 15:

బోధన్ తాలూకాలోని ఇక్కోర్ దత్త గ్రామమైన హమ్నాపూరులో బోధన్ లాల్ బహదూర్‌శాస్త్రి నగర్ యువ సంఘానికి చెందిన 83 మంది సభ్యులు సేవా కార్యక్రమం క్రింద ఒక కిలో మీటరు మట్టి రోడ్డును కంకర రోడ్డుగా మార్చారు. నిజాంసాగర్ బ్రాంచి కాలువకు గండ్లను పూడ్చారు. (హి. స.)

## భవానీపేట బస్సు ప్రయాణీకుల ఇబ్బందులు

ఎల్లారెడ్డి, ఫిబ్రవరి 15:

ఎల్లారెడ్డి తాలూకాలోని భవానీ పేట ప్రయాణీకులు ఇక్కడ సరి అయిన బస్సు సౌకర్యం లేనందున తాము చాలా ఇబ్బందు పడుతున్నట్లు తెలియచేస్తున్నారు.

ఈ గ్రామానికి కామారెడ్డి డిపో నుండి ఆర్.టి.సి. బస్సు ఒకటే నడుస్తున్నదని, కామారెడ్డికే చెందిన మరొక ప్రైవేటు బస్సు నడుస్తుందని, అయితే ఇవి ఉదయం వేళలలోనే నడుస్తాయని, సాయంత్రపువేళ ఆర్.టి.సి. బస్సు నిర్ణీత సమయంలో రాకపోవడం వలన ప్రయాణీకులు ఎక్కువ చార్జి చెల్లించి ప్రయివేటు బస్సులో సోలి వస్తుందని, ఎల్లారెడ్డినుండి కామారెడ్డికి పోవడానికి మధ్యాహ్నం 2—30 గంటలనుండి సాయంత్రం 7 గంటల వరకు ఆర్.టి.సి. బస్సులు లేవని, నిర్ణీతమైన సమయాలలో బస్సుల రాక పోకలు జరుగక పోవడం వలన ఈ ప్రాంతం ప్రజలు తాము ఇలా ఇబ్బందులు ఎదురోవాల్సి వస్తున్నట్లు తెలుపుతున్నారు. (హి. స.)

## కమీషన్ ఏజెంట్ల కార్యవర్గం

నిజామాబాద్, ఫిబ్రవరి 15:

ఇటీవల ఇక్కడ జరిగిన బీడీ తయారీదారుల కమీషన్ ఏజెంట్స్ నిజామాబాద్ సంఘం ఎన్నికలలో అధ్యక్షుడిగా శ్రీ బి. రాజేశ్వర్, ఉపాధ్యక్షుడుగా శ్రీబి.లింబాద్రి, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎమ్. నారాయణ, సహాయ కార్యదర్శి శ్రీ బొందల పండరి, నిర్వాహక కార్యదర్శిగా శ్రీ రాధాకిషన్, కోశాధికారిగ శ్రీ ఎస్. బాలీరాజ్ సహా 14 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. [హి. స.]

## రాష్ట్ర విశ్వహిందూ పరిషత్ కార్యవర్గం

నిజామాబాద్, ఫిబ్రవరి 15:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వ హిందూ పరిషత్ ఎన్నికలు ఇటీవల ఇక్కడ జరిగాయి. ఈ ఎన్నికలలో అధ్యక్షులుగా శ్రీ జి. నారాయణ, పెట్టి, కార్య నిర్వాహక అధ్యక్షులుగా శ్రీ ఎం. వి. రాఘవాచారి, ఉపాధ్యక్షులుగా శ్రీ టి. వి. నారాయణ, ప్రధాన కార్యదర్శిగా శ్రీ కె. బి. సోమయాజులు, కార్యదర్శులుగా శ్రీ గోపాల రాజ వెంకటేశ్వర్లు, శ్రీ కె. వి. రాజేంద్ర శర్మ, కోశాధ్యక్షులుగా శ్రీ కారెడ్ల సత్యనారాయణ, కోశాధికారిగ శ్రీ జి. పుల్లారెడ్డి, శ్రీ టి. ఎల్. లింగమూర్తి, కార్యవర్గ సభ్యులుగా శ్రీయుతులు ఎం. సి. దివాకర్, కులకర్ణి రాధా కృష్ణయ్య, టి. లక్ష్మి నారాయణ, శ్రీగోపాల్‌లున్నారని, డాక్టర్ బి. ఆర్. శాస్త్రి, శ్రీమతి బద్దం అన్నపూర్ణ ఎన్నికయ్యారు. (హి. స.)

## ఉద్యోజన పాఠశాలలు

ఎల్లారెడ్డి తాలూకా తిమ్మాపూర్‌లో ఎల్లారెడ్డి (హరిజనవాడ) గ్రామాలలో సాంఘిక సంక్షేమ శాఖ వయోజన విద్యా కేంద్రాలు నడుపుతున్నదని బి.డి.వో. (శ్రీ కె. దామోదర రెడ్డి తెలిపారు. (హి. స.)

## "కవితా కాళింది" కావ్యావిష్కరణ

నిజామాబాదు జిల్లా తెలుగు రచయితల సంఘము ద్వాదశ ఉత్సవములో సందర్భంగా స్థానిక మానిక్ భవనంలో శ్రీ గన్ను కృష్ణమూర్తి రచించిన కవితా కాళింది కవితా సంపుటిని సంఘాధ్యక్షులు శ్రీ మహాదేవ శ్రీనివాసు ఆవిష్కరించారు. ఈ సభాధ్యక్షతను డా. ఆర్. నాగభూషణం నిర్వహించారు. సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ తిరునగరి నరసింహులు నివేదికను సమర్పించారు.

శ్రీ గన్ను కృష్ణమూర్తి 'కవితా కాళింది' ని శ్రీ బెజగము వీరయ్య గుప్త ఆర్యవైశ్య సంఘాధ్యక్షులకు అంకితమిచ్చారు. శ్రీ టి. కృష్ణస్వామి సంగీత కార్యక్రమం జరిగింది.

## రచయితల సమావేశం

నిజామాబాదు జిల్లా తెలుగు రచయితల సంఘం ద్వాదశ వార్షికోత్సవాల సందర్భంగా స్థానిక మానిక్ భవన్‌లో జిల్లా ప్రభుత్వ కోశాధికారి శ్రీ సింగారావుగారి ఎత్తుగడలో సమావేశము, సాంస్కృతిక ప్రదర్శన పత్ర వితరణోత్సవము జరిగాయి. శ్రీ ఎ. దశరథ రామారావు సభాధ్యక్షత వహించారు. వక్తలు శ్రీ రఘుపతి, శ్రీ ఎం. ఎస్. యాదగిరాచార్యులు, శ్రీ ఎ. సూర్యప్రకాశ్, శ్రీ మహాదేవు (శ్రీనివాసరావు రచయితల సమస్యలపై ఉపన్యసించారు. అనంతరము టి. కృష్ణస్వామిగారి సంగీత సాంస్కృతిక కార్యక్రమము జరిగింది. కవి సమ్మేళనములో దాదాపు 25 మంది కవులు పాల్గొనారు.

## నిజామాబాద్ జిల్లాలో కరువుపనులు

నిజామాబాదు, ఫిబ్రవరి 15:

కరువు నివారణ చర్యలకుగాను రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి, దోమకొండ తాలూకాలకు 30 లక్షల రూపాయలను జిల్లా కేటాయించింది.

దోమకొండ సర్పంచుల ప్రత్యేక సమావేశంలో రాష్ట్ర రోడ్డు భవనాల సహాయ మంత్రి శ్రీ టి. బాలాగౌడ్ ఈ విషయం తెలియజేస్తూ, సత్వరం కరువు నివారక చర్యలను వినియోగించుకోవాలని కోరారు. రైతులకోసం ప్రభుత్వం అనేక సౌకర్యాలను కల్గిస్తున్నదనీ, ఈనెల 16వ తేదీన ఢిల్లీలో జరిగే కిసాన్ ర్యాలీలో అధిక సంఖ్యలో రైతులు పాల్గొనాలని దోమకొండ, కామారెడ్డి ప్రజలకు మంత్రి విజ్ఞప్తి చేశారు.

# నిజామాబాద్ జిల్లా

## మనవి

అర్యా ఏ ప్రభుత్వోద్యోగులైన వికలాంగులకు ఆఫీసుకి పోయి వచ్చుటకు ప్రయాణ భర్చుల నిమిత్తం జి.ఒ. జారీ చేయబడినది. ఇట్టి సదుపాయం కొరకు వికలాంగులు తమకు 40 శాతం ఆపైన అవిటితనం ఉన్నట్లు సివిల్ సర్జను చేసి సిఫారసు పత్రం పొందవలసి ఉన్నది. తరీరంలో కాలు, చెయ్యి బాడా అవిటితనం 40 శాతం ఆపైన ఉండాలని జి.ఒ.లో ఉన్నది. అందు మూలంగా డాక్టర్లు సిఫార్సు చేయాలంటే కాలు చెయ్యి రెండూ బాడా 40 శాతం అవిటిని అయి ఉండాలి. పూర్తిగా కాళ్ళు లేకున్నా చేతులు పాపులేకపోతే సిఫారసు చేయుట లేదు. అలాగే చేతులు లేకుండా కాళ్ళు బాగుంటే సిఫారసు లేదు. జి.ఒ. సక్రమంగా లేక పోవడాన ఈ పరిస్థితి ఏర్పడిందని అంటున్నారు డాక్టర్లు. కావున జి.ఒ.కు తగిన సవరణ నిచ్చి వికలాంగులందరికీ ఈ సదుపాయం ప్రభుత్వం సమకూర్చవలసిందిగా మనవి.

ఎస్. సిద్ధమూర్తిరావు 1—8—366 చిక్కడపల్లి, హైదరాబాద్.

## మందులు లేని అనుపత్రి

అర్యా, మా శ్రీకాకుళం జిల్లా పలాస తాలూకా అక్కుపల్లి ఆరోగ్య కేంద్రానికి రోజుకు పంద మందికి పైగా రోగస్తులు వస్తుంటారు. అలాంటి అనుపత్రిలో మందులు దొరకవు. ఎలాంటి రోగస్తుడు వెళ్లిన ఆ రోగిని పరీక్షించి, ఆ రోగానికి సరిపడు మందు పేరు వ్రాసి ఈ మందు కొనండి అని ఆ రోజుకి ఇవ్వడం డాక్టరు పని. బాబూ డబ్బులేకుండా అనుపత్రికి వస్తాము. అంటే మేమేమి చేస్తాము మందులు మాకు సరిగా సప్లయి కావడం లేదు అని అంటున్నారు. ఇది చాలా నెలల క్రితం నుండి జరుగుతున్న ఒక వింత లాంటిది. నిజమే డాక్టర్లు ఏమి చేయగలరు. వారికి మందులు సరిగా అందక పోయినప్పుడు.

ఎం. నాగేశ్వరరావు, ఎం. బాబూరావు, బయిపల్లి, అక్కుపల్లి, [శ్రీకాకుళం.]

## చివవంకలో

అర్యా, శ్రీకాకుళము జిల్లా, చివవంక గ్రామములో వరిసర గ్రామములో కిరోసిన్ లభించక ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. విద్యుత్ సౌకర్యము ఉంది. కాని కొన్ని కుటుంబాలకుమాత్రమే ఉన్నది. సామాన్య ప్రజలు కిరోసిన్ లేక తమ ఇండ్లను అంధకారములో ఉంచుతున్నారు. గ్రామములో చౌక దుకాణము ద్వారా కిరోసిన్ లభించడములేదు. బ్లాక్‌లో చాలా ఖరీదు ఎరుకు అమ్ముతున్నారు.

ఎస్. విజయకుమార్, చివవంక, (శ్రీకాకుళం).

## వికలాంగులు

అర్యా, ఇది వికలాంగుల సంవత్సరం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగ వికలురకు ప్రత్యేక సదుపాయాలు కల్పించడానికి పూనుకోవడం ముదావహం. నేడు నగరంలో సిటీ బస్సులు ఎక్కడం, దిగడం ప్రాణగండంగా తయారైంది వికలాంగులకు. వీరి అవసరాన్ని అనుకూలాన్ని బట్టి మూడు చక్రాల సైకిలు బండ్లు లేక మూడు చక్రాల లూనా బండ్లు సమకూర్చడం మంచిది. ఇందుకు గనుక ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు నడిపి బుణాలు మంజూరుచేయడం, లేక బ్యాంకుల ద్వారానైనా ఇట్టి సదుపాయం కలుగ చేయడం మంచిది.

వికలాంగులకు వసతి కూడా అత్యవసరం. హుడా, హౌసింగ్ బోర్డు వారి సహకారంతో ప్రత్యేకంగా వికలాంగులనుండి దరఖాస్తులు ఆహ్వానించి వారికి తగిన గృహ వసతి కల్పించాలి. వీరు కోరిన లేక పని చెస్తున్న ప్రదేశానికి దావులో నిర్మించబడే గృహములో కొంత కోటా వీరికై కేటాయించడం శ్రేయస్కరం.

కె. విశ్వయ్య, రామంత పూరు, [రంగారెడ్డి], 50991.

## మతి కలహాలు

అర్యా 9.1.81 ఆంధ్రపత్రికలోని గాంధి స్మారక నిధి, గాంధి శాంతి నిధి వారు ఈ నెల 30వతేదీ మత సామరస్య దినం పాటించాలని నిర్ణయించినట్లు ప్రకటించారు.

అసలు మతకర్మలాలు ఎన్ని జరిగాయి అందులో జరిపిన దర్యాప్తులలో ఎంతమంది దోషులుగా నిర్ణయించబడ్డారు? ఇటువంటి విషయాలు అసలు తెలుపవలసినదిగా రచయితల సమావేశము, సాంస్కృతిక ప్రదర్శన పత్ర వితరణోత్సవము జరిగాయి. శ్రీ ఎ. దశరథ రామారావు సభాధ్యక్షత వహించారు. వక్తలు శ్రీ రఘుపతి, శ్రీ ఎం. ఎస్. యాదగిరాచార్యులు, శ్రీ ఎ. సూర్యప్రకాశ్, శ్రీ మహాదేవు (శ్రీనివాసరావు రచయితల సమస్యలపై ఉపన్యసించారు. అనంతరము టి. కృష్ణస్వామిగారి సంగీత సాంస్కృతిక కార్యక్రమము జరిగింది. కవి సమ్మేళనములో దాదాపు 25 మంది కవులు పాల్గొనారు.

నిజామాబాద్ జిల్లాలో కరువుపనులు

నిజామాబాదు, ఫిబ్రవరి 15:

కరువు నివారణ చర్యలకుగాను రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి, దోమకొండ తాలూకాలకు 30 లక్షల రూపాయలను జిల్లా కేటాయించింది.

దోమకొండ సర్పంచుల ప్రత్యేక సమావేశంలో రాష్ట్ర రోడ్డు భవనాల సహాయ మంత్రి శ్రీ టి. బాలాగౌడ్ ఈ విషయం తెలియజేస్తూ, సత్వరం కరువు నివారక చర్యలను వినియోగించుకోవాలని కోరారు. రైతులకోసం ప్రభుత్వం అనేక సౌకర్యాలను కల్గిస్తున్నదనీ, ఈనెల 16వ తేదీన ఢిల్లీలో జరిగే కిసాన్ ర్యాలీలో అధిక సంఖ్యలో రైతులు పాల్గొనాలని దోమకొండ, కామారెడ్డి ప్రజలకు మంత్రి విజ్ఞప్తి చేశారు.

# తెలుగు

కుండానే, ప్రతి చిన్న విషయానికి ఎంత పర్లోళ్లం అంట కట్టడం పరిపాటి అయిపోయింది. ఇప్పటికే మొరాదాబాద్‌లో కుట్రలను బయటపెట్టటం లేదు. ఈ పరిస్థితులతనం దేశానికి ప్రమాదకరమని అధికారు వచ్చినకీ కూడా తెలుసు. అయినా పట్టించుకోరు మక్కాలో జరిగిన కుంభత్రాలకు, హైదరాబాదులో జరిగిన అమానుషమైన అరాచకానికి కనీసం నోరు విప్పి మందలించలేని నాయకుమ్మలు ఉండటం మన దురదృష్టకరం ఇరువంటి రిపాలో వారి (బాధితుల) కడుపు ఎంట చల్లరదు. పైగా వంత సామరస్యం కానం సింది అధికారం పంచుకునేటప్పుడు కాదు. ఆవిధేకా ఉన్న సామాన్యుడికే.

కె. రాంబాబు, మెయిన్ రోడ్, కంకిపాడు (కృష్ణా).

## 'అంతర్జాతీయ వికలాంగుల సంవత్సరం'

అర్యా, ఆదిరోనే హంసపాదు అన్న చందంగ అంతర్జాతీయ వికలాంగుల సంవత్సరం పురస్కరించుకొని న్యూఢిల్లీలోని తీన్‌మూర్తి వద్ద ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ప్రారంభం చేసిన ప్రదర్శనకు హాజరు అగుటకు వచ్చిన సుమారు 100 మంది అంధులను ఢిల్లీ పోలీసువారు తొలగించి వేయుట, జాతీయ ఆంధులసంఘం (యువజన) సభ్యులను కొందరిని ఆపి వేయుటం, వికలాంగులకు సైన్సు తోచ్చడుచున్నది. పునకరణాల ప్రదర్శన, అందరూ రండి ప్రవేశం ఉచితం అని పోస్టరు అంటించబడిన చోటున అంధ బాలురను అడ్డగించుట గుర్తింపు కార్డునుచూపించినా జాతీయ అంధుల ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. కె. పంక్తాను పోలీసులు చుట్టి ముట్టి సాంకేతిక సంకేతను శాఖ ఉప కార్యదర్శి శ్రీ పంక్తాను ప్రదర్శన చూచుటకు వీలు కలిగించక పోవడం యనునవి మన ప్రభుత్వం నిరంకుశపు విధానములకు, శుష్క వాగ్దానములకు చక్కని ఘట్టు తునకలు. బయట పడి గాడ్పులు పడి ప్రవేశం లభించక నిరాశ నిస్పృహలు చెందుతుంటే శ్రీమతి గాంధి వికలాంగులకై ఉపన్యసించడం ఎంత వరకు సబబో, దాని వలన ప్రయోజనం ఏమిటో విజ్ఞులే గ్రహింతురు గక.

ఈ వికలాంగుల సంవత్సరం కాబట్టి ప్రభుత్వ వారంగా వారి అభ్యున్నతిపై కృషి జరుగుతుందని వూహించడం కూడ కష్టంగానే ఉన్నది.

జె. వి. ఎల్. నరసింహారావు, జగతావారి పాలెం, ముమ్మిడివరంతాలూకా, [తూ.గో]. 533216.

## అన్నిటికీ కొరత

అర్యా, రాష్ట్రము గ్రామం ప్రజలు ఎన్నో కొరతలు ఎదుర్కొంటున్నారు. ఉదయం కాఫీకి చక్కెర లభించలేదు. నీళ్లకు బావి దగ్గరకు ప్రొద్దున్నే నీళ్లకు పోతే జనులు అల్లాడిపోతున్నారు. పశువులకు మేత లేక అల్లాడి పోతున్నాయి. ప్రభుత్వం వారు మా గ్రామం మీద కొంత కూడ చూడలేదు. బకింగ్ చెడిపోయినది. గ్రామం పెద్దది. గ్రామ జనాభా పెక్కువుంది ఉన్నారు. చెరువులో నీళ్లు లేక గొంచివాండ్లకు చెరువు పైన ఒక మైలు దూరంలో బోరింగ్ వేసిన మాకు చిన్న ఫలము అవుతుంది. అది కూడ మీరు చూసే దానికి ఒక బి.డి.ఒ. గారు ఒక దినమైనా మా గ్రామాలకు రాలేదు. స్టోరు యిప్పుడైన బియ్యం, రాగులు, జొన్నలు, మా గ్రామానికి సప్లయి చేసే దానికి వీలు పడలేదు. చిన్న చిన్న వాళ్లు నానా బాధలు పడుతున్నారు. కనీసం ఒక ఇంటికి రెండు నెలలుగా బత్తెము సాయం చేయ్యలేక పోతే ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వమువారు ఏమి గ్రామ ప్రజలకు కరువు పనులు గాంచిన మా గ్రామ ప్రజలకు ఖిల్లా అవస్థలకు తావుండదు. రిటైర్‌మెంట్ బాబులున్నవారు నీళ్లు లేక చాలా బాధ పడుతున్నారు. ప్రభుత్వం వారు మాకు సబ్సిడీగా రుణాలు మంజూరు చేస్తే అవి ఎప్పుడు ఇస్తారా అని ఎదురు చూస్తున్నారు. వ్యవసాయదారులకు ఎరువులు కూడ సమయం చెయ్యలేదు. పిత్తనాలకి వేరుశెనగ కూడా సక్రమంగా పండలేదు. చిన్న చిన్న రుణాలు మంజూరు అయినా మాకు వి. ఎల్. డబ్ల్యూ. గారు తెలియు పంచలేదు. అవి ఎక్కడపోతాయో మాకు తెలియలేదు. దిక్కు లేని వారికి, మనవళ్లకు వృద్ధాప్య పింఛను కొంత మందికి లభించుటలేదు. విద్యార్థులు మా గ్రామంలో కనీసం 300 మందికిపైగా ఉన్నారు. ఆ విద్యార్థులకు తరగతులు చెప్పడానికి గదులు లేక ఆవరణలో చెట్ల క్రింద కూర్చొని పాటాలు చదువుకుంటున్నారు. ప్రథమ పాటశాల ఆవరణలో స్థలమున్నది. ఆ స్థలంలో పాటశాల తయారు చెయుటకు నిలిచి పోయినది. ఇంత వరకు ఏ బి.డి.ఒ.గారు వచ్చి ఆ స్థలాన్ని చూడలేదు. ఇన్నిఅవస్థలు పడుతున్నారు మా గ్రామ ప్రజలు.

గొంచి పిన్నపెద్ద, దండు చిన్న హోన్నూరప్ప, రాప్తాడు (గ్రామరైతులు, రాప్తాడు, (అనంతపురం).

## స్వాతంత్ర్యయోధుల పాత్ర

అర్యా, స్వాతంత్ర్య పోరాటకాలము నుంచి, ఆంధ్రపత్రిక దేశభక్తులకు, ఒక అండగానిలిచి, కృషిచేసిన సంగతి మాలాంటి వాళ్లం మరువలేదు. ది21.1.81 నాటి పత్రిక 'ఎడిటోరియలు కూడ ఒకమోస్తరులో బాగానే వ్రాశారంటాను. కాని వారు మమ్మల్ని అనుమానించడం జరిగింది ఆ ఎడిటోరియలులోనే. అదేమాకు బాధ గల్గించినది.

"నేటి పరిస్థితులలో స్వాతంత్ర్య యోధులఏంటి నిస్వార్థపరుల సేవలు దేశానికి ఎంతలువా అవసరం. కాని ఎందువల్లనో వీరు ముందుకు రావటం లేదు. "దేశ సాతంత్ర్య పోరాటంలో తమ కర్తవ్యం తెలిపోయిందని వీరు భావిస్తున్నారు.'

ఎలాలో అలాంటి తక్కువస్థాయి ఆలోచనలు లేనేలేవు. మేము ఎప్పుడు దేశసేవకు అంకితమయే ఉన్నాం. నిజంలో మేము అంతో యింతో సేవ చేస్తూనే ఉన్నామండి! అయినా అది రాణింపుగా కనబడక పోడం సమాజం స్వాతంత్ర్యం ఎచ్చినతర్వాత, దేశంలోని పెద్దల, చదువు కొన్న వారియొక్క పలుకుబడిగల వారి యొక్క సహకారంకై పెద్దలు చేయు సాచగా, ఈ స్వాతంత్ర్యఫలం, అనుభవించుటకు ఎందరెందరో, ఎన్నెన్నో రూపాలతో, దళవరి ఇద్దరు పంచలు, లాల్చీలు, ఇండువాలు, టోపీలు ధరించి "మేము జైలుకుంటే పోలేదు కాని మేముకూడ ఎంతో త్యాగం చేసినవారమేయని, అందరు అరధం ఎక్కగా, మేము ఎక్కలేక పోయాం, పైగా మమ్ము వీకపెట్టి గెంటి వేశారండీ! ఇది నిజం మాలో పదవీవ్యామోహితులు, మమ్ము విడచి ధనం, పలుకుబడి, కులం ప్రాతిపదికపై రాజ్యం నిర్మిస్తూ వస్తున్నారు. దాని పర్యవసానమే ఇది. వారులా అండ్ ఆర్డరుని తీసివేశారు గదాండీ! దేశాన్ని రాయదేశీయులు ఎన్ని దిక్కుల పాలుచేస్తూన్నా దేశ ప్రభుత్వ బడ్జెటును తలక్రిందులు చేస్తూన్నా దేశంలో అరాచకం దేవుతున్నా, దేశ రహస్యాలు దొంగిలించుకు పోతూన్నా ఏమీ చేయలేనివా రయినారు. మన పెద్దలు. విజయలో వారికేదిక్కులేని స్థితి కల్పించుకొన్నారు. కులతత్వాలకు, మతతత్వాలకు ఎవరు ప్రాధ్యాలం ఇచ్చారో తెలియదా! అన్నీ పంచెరాటలు అయినాయి. మేసే వారులేక ఇప్పుడు మమ్ముపిలుస్తున్నారు. దేశము పక్షిపుర్రులు దాటిన వారమైనా దేశము నిస్వార్థ సేవకు సిద్ధంగానే ఉన్నాము. కాని ఈనాడు ప్రతి రాష్ట్రంలోను, కేంద్రంలోను, దేశభక్తి తెలివారు అల్పసంఖ్యాకులు ఎక్కువయి రాష్ట్రాలను అరాచకంపాలు చేస్తున్నారు. రోజు ఘాలుమృత్యువైపు పరిపాలనావిధానాలే నేటి దుస్థితికారణం. తమముప్పదేండ్లపాలనవలన నీరు దేశానికి ముప్పు తెచ్చారు. వారు రెచ్చిన ముప్పు మేము మాప్రాణాలుఒడ్డి త్యాగంచేసి దేశ సార్వభౌమ్యము కాపాడతామని వీ.అ.ఆ.ప్రతికద్వారా మా సందేశం ఇస్తున్నాం.మమ్ము ఉపయోగించుకోండి. మేము దేశసేవకు సిద్ధంగా ఉన్నాం.

సువర్ణ సూర్యనారాయణ మూర్తి, కన్నీపాడు లా.గో.జిల్లా సమరయోధుల సంఘము. మంగడ. [లా.గో.]

## ఇంజనీరింగు, డాక్టర్ కోర్సులు- ప్రయివేటు కాలేజీలు

అర్యా, నేడు ఇంజనీరింగ్ కళాశాలలు, మెడికల్ కళాశాలలు పుంఖాను పుంఖంగా వెలువడుతున్నవి. అవన్నీ డొనేషన్లు పేరు డబ్బు సీట్లు అమ్మే ప్రయివేట్ కళాశాలని చెప్పనలసిన పని లేదనుకుంటాను. వచ్చే సంవత్సరానికి యిప్పుడే డొనేషన్లు సీట్లు రిజర్వ్ చేయగలమని ప్రకటనలు బహిరంగంగా వెస్తున్నారు.ఇటువంటి కాలేజీలను నెలకొల్పడముంటే బంగారు గుడ్లు బాతును పెంచుకో ఎడలంటిదే? ప్రభుత్వ అనుమతి సంపాదించి ఏదో పాత, మూలబడిన బిల్డింగ్‌ను చూపించి విరాళాలు వసూలుచేస్తున్నారు.కొన్ని ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో పరిశోధన నిమిత్తం శవాలను కూడ విద్యార్థులే తెచ్చుకోవాలట..ఇక ప్రాక్టికల్స్ అయితే అక్కడ ఉంటాయా? అయితే విరాళాలు (విరాళమంటే అర మేమిటి చెప్మా?) మాత్రం వేలం వేసి లక్కొంటున్నారు. ఇలా ఉంటే విద్యా స్థాయి అదెందుకు? డిగ్రీ ఉంటే చాలదూ?

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొన్ని నెలల క్రితం నాలుగు ఇంజనీరింగ్ కాలేజీలకు అనుమతి ఇచ్చింది. ఇది విద్యార్థుల్లోనూ, ప్రతిపక్షంలోను ఆగ్రహం కల్గించింది. తాటాకు మంటలా! తర్వాత ఒక్కొక్కటే వెలుస్తూన్నాయి. ఇటు ఇంజనీరింగ్ కళాశాలలా అటు మెడికల్ కాలేజీలు. కర్నూలులో ఒక్కో కులవారికి ఒక్కో మెడికల్ కాలేజీని ప్రసాదిస్తున్నారుట. దీని అంతర్యం?

'కుబేరులు' బేరానికై ప్రారంభిస్తున్న ఇట్టి కళాశాలలు మాత్రం గాంధి. సిద్ధార్థ, నాగార్జున, అంబేద్కర్.అలాంటి పేర్లు ఇంజనీర్స్, డాక్టర్స్ తయారు చేసేదానికంటే ఆ కాలేజీలనే ప్రతిఒక్కరూ స్థాపించి తమ సంతతి అంతా బాగుపడాలన్నదే.

ఈ విద్యా వ్యాపారం 'పాప్యులర్'గా 'క్యూబ్'గా వర్ధిల్లు గాక!

ఎన్. వేణుగోపాల్, ప్రథమ బియస్సీ., కొచర్లకొట్టపల్లి, (అనంతపురం).

## పనివేళల మార్పు

అర్యా, జనాభా లెక్కల సేకరణకు 9.2.81 నుంచి 5.3.81 వరకు నిర్ణయింపబడినది. పాటశాలలో చాలా మంది ఉపాధ్యాయులకు జనాభా లెక్కల సేకరణ అప్పంచబడింది. అందువలన జనాభా లెక్కల సేకరణ సమయములో పాటశాలల ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, 10 గంటల నుంచి 10.30 గంటల మధ్య విరామముతో పని చెసిన బాగుండును. మధ్యాహ్నం 2 గంటల నుంచి ఉపాధ్యాయులు జనాభా కరాలు సేకరించవచ్చును. 1961 జనాభా లెక్కల సమయములో పాటశాలకు ఈ పని వేళలు అమలు జరిపిరి. ఇప్పుడు కూడ పాటశాలలు 9.2.81 నుంచి 5.3.81 వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పని చేయించుట ఎంతది. ఇందుకు తగిన ఉత్తర్వులు వెంటనే జారీ చేయునని ప్రభుత్వమును కోరుచున్నాను.

ఆర్. రంగయ్య, ప్రధానోపాధ్యాయుడు, కోడుమూరు (కర్నూలు).

## ప్రార్థన

అర్యా, నేను ఉపాధ్యాయునిగా పని చేసి రిటైరైన పేద కుటుంబీకుణ్ణి. నేను ప్రస్తుతం పక్షవాతం చేత బాధ పడుచున్నాను. విద్యావంతురాలయిన నా భార్య ప్రైవేటు ట్యూషనులు చెప్పి సంపాదనతో కుటుంబం గడుచుచున్నది. నా పెద్ద కుమారుడు (బి.కాం. 22) కష్టపడి చదివి తెలివైన విద్యార్థి. ప్రస్తుతం 'కంటెనిటర్ డబుల్ అవుట్ లెట్—హార్డు పైపర్ టెన్షన్ గుండె జబ్బుతో చాలా బాధపడుచున్నాడు. గుండె జబ్బు నిపుణులు పరీక్షించి, మేజర్ ఇన్ఫ్యూట్ ఆఫ్ హెల్త్, మేరీలాండ్, అమెరికాలో హోపెన్ హార్ట్ సర్జరీ చేయించుటకు పురమాయించినారు. ఈ శస్త్రచికిత్సపూర్తి అగుటకు రమారమి రు. 50,000 లు అగును. కొంతమంది దయామయులు రు.10,000లు విరాళము ప్రోగు చేసినారు. ఇంకనూ చాలా మందిదయామయులుసహకారముకావలెను.

నాయిరా విజ్ఞప్తిని మీరు దయతో, మానవతా దృష్టితో నాకుటుంబం యొక్క ప్రస్తుత నిస్సహాయి, దయనీయమైన పరిస్థితిని గమనించి మన ఆంధ్ర పత్రికవారపత్రికి పాటకుల లేఖల శీర్షికలో ప్రకటించగలందులకు ప్రార్థించుచున్నా ఈ విజ్ఞప్తిని దయా మూర్తులైన పాటక సోదర సోదరీమణులు చదివి తగిన ఆర్థిక సహాయం, ఈ క్లిష్టపరిస్థితిలో మాకుఅందించి, నా కుమారుని ప్రాణములు కాపాడగలందులకు ప్రార్థించుచున్నాను.

వై. వి. వి. ఎస్. మూర్తి, వీడిద (తూ. గో.) 533 234.

## ఉయ్యూరు కొరత

అర్యా, సుమారు 30 వేల మంది జనాభాగలిగిన ఉయ్యూరు తాలూకా ఉయ్యూరు గ్రామములో ప్రభుత్వ ఆస్పత్రికత పోవుట శోచనీయము. పి. బి. ఎం. హాస్పిటలు, ప్రయివేటు డాక్టర్లు ఎందరో ఉన్నప్పటికీ పేదప్రజలకు వైద్యం అందుబాటులోలేదు. ఉయ్యూరు షుగర్ ఫ్యాక్టరీవారు రోటరీ క్లబ్బును స్థాపించి క్లబ్బు ద్వారా హాస్పిటల్ డిస్పెన్సరీని పెట్టి పేదప్రజలకు పుచితముగా వైద్యము చేయుచున్న విషయము అందరికీ తెలిసినదే.

కనీసము ఆయుర్వేదిక్ డిస్పెన్సరీని లేక హోమియోపతి డిస్పెన్సరీని జిల్లా పరిషత్తువారి ఆదీనములో స్థాపించి పేద ప్రజలకు వైద్య సౌకర్యములు కల్పించవలసినదిగాలు మనవిచేయుచున్నాను.

మందరి వేంకటబంగారరావు, ఉయ్యూరు.

## మత ప్రచారం

అర్యా, తమ 12—1—81 దిన పత్రికలో శ్రీ నామిల్లికార్జునరావుగారు మత ప్రచారం గురించి వ్రాసినది ఒక్క అంశము మాత్రమే. 2.బైబిలు సంఘమువారు వర్తమానపత్రికలో, ఏమ ఒక్కడే ప్రభువు అని, అతనే మనలను అన్ని పాపముల నుండి విముక్తి చేయునని ప్రచారం చెస్తున్నారు. క్రిస్టియన్ స్కూళ్లలో వారి మతమును ఉచితంగా చదువు చెప్పుదురు. కడు బీదలైన హిందువులనుండి కూడా విపరీతంగా ఫీజు తీసుకుంటున్నారు. 3 వేల జేబులపై మత ప్రచారకుల ద్వారా, పథలుపెట్టి హిందు ఎతాన్ని బాహాటంగా ధూషిస్తున్నారు. కడు బీదలైన అన్నార్తు హిందూ బాల బాలికలకు ఆశ్రమములు పెట్టి, వారికి క్రీస్తుమతబోధలే కాని రామకృష

అల్లాహ్ పేరుతో

## రండి, దేవుడిచ్చిన ధర్మాన్ని పాటిద్దాం, రండి

"ఈనాడు సమాజంలో నైతికవిలువలు నాశనమవుతున్నాయి. మానవత్వం రోజు రోజుకూ క్షీణిస్తోంది. కాలగతి! మనిషి దైవాన్ని మరిచాడు. అతని జీవితం దైవధర్మానికి దూరమయింది. కాల్పనికసిద్ధాంతాలకు, విధానాలకు శాసనాలకు లోబడింది. మానవ నిర్మిత సిద్ధాంతాలు విధానాలూ లోపభూయిష్టమైనవే. ఇవి జీవితాన్ని రీస్పిదిద్దేబదులు దాని అధఃపతనానికి తోసేస్తున్నాయి. మానవులందరికీ,మంచిని, శ్రేయస్సును ప్రసాదించే జీవిత విధానాన్ని మానవుల్ని సృష్టించి పాలించేవాడు, వారిమంచి చెడులు తెలిసినవాడు, వారి బలహీనతలను స్వాభావిక లోపరాలను బాగుగా ఎరిగినవాడు అయిన ప్రభువే ఇస్లాంగలడు. అతడిచ్చిన అనుగ్రహమే "ఇస్లాం." ఇస్లాం జీవితవిధానాన్ని పాటించిన సమాజాలు గతంలో మరి కంక్షేత్రాలలో అంతరాయాని గొప్ప మర్యాదలు ఆ సమాజకులను వరించాయని, చరిత్ర ఈనాటికీ సాక్ష్యమిస్తూంది. ఇస్లాం జీవన వ్యవస్థ ఈనాటికీ మనకులభ్యమవుతూంది. రండి. అపోహలకు పాలుకాకుండా నిర్లక్ష్యం వైఖరి విడిచిపెట్టి రండి. దేవుడిచ్చిన ధర్మాన్ని పాటించేందుకు సంసిద్ధులై ముందుకురండి."

ప్రచార ప్రచురణల శాఖ

### 6 వ అఖిల భారత సదస్సు,

### జమాఅతె ఇస్లామీ హింద్

పాత—యి—పూదా పబ్లిక్ స్కూల్ రోడ్, [Phone : 49260]

హైదరాబాద్.

(20 — 23 ఫిబ్రవరి, 1981)

శ్రీ వీర వేంకట

## సత్యనారాయణ స్వామి వారి దేవస్థానములు,

అన్నవరంగ్రామం, ప్రత్తిపాడు తాలూకా తూర్పుగోదావరి జిల్లా

### టెండరు నోటీసు

తూర్పుగోదావరిజిల్లా, ప్రత్తిపాడు తాలూకా అ. అన్నవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీవేంకట సత్యనారాయణస్వామివారి దేవస్థానమునకు తేది 1—4—1981 నుండి తేది 1—3—1982 తేదివరకు ఈ దిగువమదహరించిన సామాన్లు నష్టయి చేయుటకు సీలు చేసిన టెండర్లు కోరబడుచున్నవి.

(1) పసుపుకొమ్ములు నెం 1 సుమారు 2000 కేజీలు. కేజి 1$ రేటు.

(2) తమలపాకులు సుమారు 50 వేల కట్టలు— పెద్దసైజు తమలపాకుల కట్టలు 100 ఆకులు గల కట్ట 1$ రేటు

(3) కొబ్బరికాయలు సుమారు 1000 పెద్ద సైజు మదర కొబ్బరికాయలు జతకు 1$ రేటు

(4) అరటిపండ్లు సుమారు 20,000 పెద్దసైజు అరటిపండ్లు, డజను 1$రేటు

(5) మామిడాకులు సుమారు 2,00,000 పత్రములు, 1000 1$రేటు

(6) క్లీనింగ్ పౌడరు సుమారు 800 కేజీలు, కేజి 1$ రేటు

(7) కిరోసిన్ సుమారు 500 లీటర్లు లీటరు 1$ రేటు మరియు కాంపోస్ట్ పిట్స్ సుమారు 600 కేజీలు మంచిరకం బద్దపప్పు, కేజి 1$ రేటు మరియు కాంపోస్ట్ జతపరచవలెను.

(9) యాలకులు సుమారు 120 కేజీలు మంచిరకం యాలకులు, కేజి 1$ రేటు కాంపోస్ట్ జతపరచవలెను

(10) పూలదండలు, సుమారు 10,000 కేజీలు అన్ని రకముల తాజా పూలదండలు 1$ రేటు

### నియమములు

(1) టెండరు మీద దేవస్థానము అధికారునకు ది3—3—1981వ తేదీ ఉదయం 11 గంటలకు వ్రాతపూర్వకమైన టెండరు పత్రములు అందజేయవలెను. పాడరయిన టెండరుదార్లు సమక్షములో టెండర్లు తెరవబడును. టెండరు తేదీ 13 తేదీ మధ్యాహ్నం 12 గంటలకు తెరవబడును

(2) టెండరు మీద టెండరుదారు ప్రతి టెండరులోను, దేవస్థానం బ్రోచరీలో ఐటమ్ 1$, 500లు చొప్పునను, 3, 4 ఐటములకు ఒక్కొక్కదానికి రు 100 లు చొప్పున ధరావత్తు తప్పక పంపి రసీదు జతపరచవలెను.

(3) టెండరు మీద పేర్కొనిన 1981—82 సంవత్సరమునకు రు 5,000 లు అడ్వాన్సు లేకుండా తెలియపరచబడుచు తాలూకా ఆఫీసర్లారు వద్ద మండి తప్పకుండా టెండరులో జతపరచవలెను.

(4) తమలపాకులు నష్టయి చేయువారు దేవస్థానమునకు నిత్యము నష్టయిచేయవలసిన కమలపాకులు గురించి ప్రతిరోజూ ముందుగా తెలుపకొనవలెను

(5) ఏ టెండరునైనదానా ఆమోదించుటకుగాని, నిరాకరించుటకుగాని కార్యనిర్వాహక అధికారికి అధికారముకలదు.

(6) దేవస్థానమునకు నష్టయిచేయు సామానులు కొండమీద తూచి అప్పగించవలెను.

(7) దేవస్థానములో బకాయిలు ఉన్నవారుగాని, యితర లావాదేవీలున్నవారుగాని టెండరు టెండర్లలో పాల్గొనరాదు.

(8) టెండరుదారులు పశాములో వరుసు నష్టయి చేయలేక పోయినను, కర్తీ వరుసలు నష్టయిచేసినమాపటరు టెండర్లు రద్దుచేయుటయేగాక తిరిగి టెండర్లు పిలుచునప్పుడుగాని, మరేవిధమైన నష్టమునాగి దేవస్థానమునకు సంబంధించిన ఏదన పదరు నష్టమునూ యాపత్తు రాబట్టుకొనుటయేగాక వారు కట్టిన ధరావత్తును అపరాధము క్రింద దేవస్థానమునకు జమకట్టబడును.

(సం) కె. కేశవులు.

కార్యనిర్వహణాధికారి.

పులివెందులలోని శ్రీ వై. యస్. రాజారెడ్డి డిగ్రీకళాశాల యస్.యస్.యస్. విభాగానికి చెందిన 40 మంది విద్యార్థులు యర్రగుడి పల్లెగ్రామంలో పులివెందుల-కడిరి మెయిన్ రోడ్డును కలుపుతూ 8 కి.మీ. మీటరు దూరము రోడ్డును నిర్మిస్తున్నప్పుడు తీసిన చిత్రం.

## గూడూరు సమితిలో చక్కెర, కిరోసిన్ సప్లైలో అవకతవకలు

వరంగల్, ఫిబ్రవరి 15:

నర్సంపేట తాలూకా గూడూరు సమితికి చక్కెర కిటాను 100 బస్తాలవంతున రిజర్వుచేసారనీ, డిసెంబరు నెలకోటా ఇంకనూ ఇవ్వలేదనీ, కిరోసిన్ నరఫరా దారుణమనీ, రైతులకు కూడా డీజల్ దొరకడం లేదనీ శాసనసభ్యుడు మార్క్సిస్ట్ పార్టీ నాయకుడు శ్రీ వోంకార్ ఇళ్ళడ ఆరోపించారు.

మోటారు పంపుసెట్లను బిగించుకోవడానికి కావాల్సిన కనీస సిమెంట్ కూడా దొరకడం లేదని విద్యుత్‌శాఖ మూడువేల వ్రంధాలను ఇచ్చినప్పటికీ వైర్లు లేవందు అన్నారు.

టికెట్టు చార్జీలు మూర్చుకోవడానికి 41 వేల రూపాయలు వెచ్చించామనీ, తు విధ యమై తాము హైకోర్టులో పిటిషన్ పెట్టామని వారు స్వీకరించారని ఆయన తెలిపారు.

వరంగల్ పట్టణంలో టికెట్టు రేట్లు చాలా అక్రమంగా ఉన్నాయంటూ 1979 ఆగస్టు 24వ తేదీన సెలవుని కోరుతూ జాయింట్ కలెక్టరుకు దరఖాస్తు పెట్టుకోగా ఇంతవరకు ఎటువంటి ఉత్తర్వు లేదనీ, ఇది 1966 లో నిర్ధారించిన రేట్లని ఆయన అర్. శాస్త్రి వివరించారు.

# వరంగల్ జిల్లా

వల్ల పని నిలిచిపోయిందనీ, గత రెండు సంవత్సరాలలో సుమారు వేలు బావులకు కనెక్షన్లు మంజూరు అయినప్పటికీ కండక్టర్లు వచ్చిన కొద్దిటికి ట్రాన్సమిషన్‌లు లేనిని శ్రీ వోంకార్ పత్రికా విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.

కొన్నిటికి లీలు పెట్టి కనెక్షన్లు ఇవ్వలేదనీ, డిపెంచకు లంచాలు తీసుకొన్నవారి నుండి 250 రూపాయల వంతున అదనంగా వసూలు చేశారని ఆయన తెలిపారు.

వరంగల్ మధ్యం కాంట్రాక్టర్లు నియమించిన సిబ్బంది దాడులు విచ్చలవిడిగా జరుగుతున్నాయనీ, ఇటీవల విరు ఎనిమిది మందిని కొట్టి చంపారని పేర్కొంటూ ఆధారాలు దొరికినంత మటుకు ముగ్గురు మరణించినట్లు స్పష్టమైందని శ్రీ వోంకార్ అన్నారు.

గత ఎనిమిదవ తేదీన వరంగల్‌కోటకు చెందిన యాదగిరి అనే వ్యక్తిని కొట్టి చంపారనీ, ఇప్పటికీ అతడి మందిని సరాడిపోలో బంధించి కొడుతున్నట్లు సమాచారం అందుతూనే ఉందని శ్రీ వోంకార్ తెలిపారు. [హి. స.)

### థియేటర్ యజమాని వివరణ

వరంగల్, ఫిబ్రవరి 15 :

హన్మకొండ అలంకార్ థియేటర్‌లో టికెట్టుపై అధిక ధరలు ముద్రించి అమ్మినందు వల్ల జరిమానా విధిస్తున్నట్లు అధికారులు చెప్పినందు వల్ల వార్తాపత్రికలలో వచ్చిందనీ, నిజానికి ఈ విషయమై తాము గత సంవత్సరం ఫిబ్రవరి 18వ తేదీ జాయింట్ కలెక్టరుకు విన్నవించుకోగా లగిన హామీలు చేసుకోవలసిందిగా జాయింట్ కలెక్టరు లిఖించారని థియేటర్ యజమాని శ్రీ జే. ఎస్. విజయవాడ, విజాపూబాద్ పట్టణాలలో ప్రథమశ్రేణి టికెట్టు నాలుగు రూపాయల పైగా ఉండగా వరంగల్‌లో 3.15 రూపాయలనీ, పన్నుల రూపంలో ప్రభుత్వానికి టికెట్టులో 45 శాతం గిడ్డుస్తున్నప్పటికీ, ఉత్తర్వులు పంపడంలో జాప్యం చేసి అప్పీలు పెట్టుకోవడం శోచనీయమని ఆయన అన్నారు. ప్రేక్షకులు, పౌరులు అధికారుల నిర్లక్ష్యాన్ని గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. [హి.స. ]

### జనగామ తాలూకా ఉపాధ్యాయ సంఘం

జనగామ, ఫిబ్రవరి 15 :

జనగామ తాలూకా ఉపాధ్యాయ సంఘం కార్యవర్గాన్ని [1981]కి ఈ క్రిందివారు ఏకగ్రీవంగా ఎన్నికయినారు.

అధ్యక్షులు శ్రీ ఎం.నర్సిలు, ఉపాధ్యక్షులు శ్రీ కె. అమృతరెడ్డి, శ్రీ కె. యాదగిరి, కార్యదర్శి శ్రీ ఎమ్మెమ్మద్‌ఖాజా మెహిద్దీన్, సంయుక్త కార్యదర్శులు శ్రీ కె. నారాయణ, శ్రీ ఎం. సత్యనారాయణ, కోశాధికారి శ్రీ టి. సోమిరెడ్డి, అర్థిక సంఘటనశీలురు శ్రీ ఎం. రాజయ్య, శ్రీ కె. ఎస్. రావు.

### విద్యార్థుల నిరవధిక సమ్మె

వరంగల్, ఫిబ్రవరి 15:

అవిచ్ఛిన్నంగా ఉన్న తమ 13 కోర్కెల సాధనకు స్థానిక చంద్రకాంత మెమోరియల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తరగతి గదులకు తాళాలు వేసి నిరవధిక సమ్మె ప్రారంభించారు.

కాంటీన్‌లో డైనింగ్ హాల్, వాటర్ కూలర్ వంటి సౌకర్యాలు కల్పించాల్సిన మరి కోర్కెలు:

సౌకర్యాలు కల్పిస్తామంటూ ఇంటర్ విద్యార్థుల నుండి 13 రూపాయలు, డిగ్రీ విద్యార్థుల నుండి అరు రూపాయలు వసూలు చేశారనీ, డబ్బునైనా తిరిగి ఇవ్వాలి లేదా సదుపాయాలన్నా సమకూర్చాలని వారు కోరారు.

సదుపాయాలు సమకూర్చే వరకు పరీక్షలకు కూడా హాజరు కాబోమని అన్నారు.

తాళంచెవులు విద్యార్థుల నుండి స్వాధీనం చేసుకోవడానికి ప్రిన్సిపాల్ వారితో సంప్రదించినట్లు, సమ్మె విరమణకు ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. [హి.స.]

### రోడ్డు ప్రమాదాలు : ఒకే వారంలో నలుగురి మృతి

వరంగల్, ఫిబ్రవరి 15:

శుక్రవారం ఎనిమిదవ తేదీ మధ్యాహ్నం కమ్మరి కార్యాలయం నుండి కరీంనగర్ వైపుకు వెళ్తున్న ఇంపాలా కారు ఢీకొనగా శ్రీ కె. మార్కండేయ (20) అనే వ్యక్తికి తీవ్రంగా గాయాలు తగలగా ఆసుపత్రిలో చేర్చారు. అక్కడ అతను మరణించినట్లు మరో వ్యక్తికి గాయాలు తగిలినట్లు పోలీసులు తెలియజేశారు.

రాయపర్తి మండలంలో నవీ పరకాల నాడు కోళ్ళ పర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ మాడూరి నరసింహారావు గారి పేరు మీద ఏర్పాటు చేసిన ట్రస్టు ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఆటోరిక్షా యూనియన్ ఆధ్వర్యంలో ఆటోరిక్షా కార్మికుడు శ్రీ ఎం. శంకరయ్య మరణం కారణంగా ఆయన కుటుంబానికి ఆర్థికసాయం అందించారు. [హి.స.]

### రోడ్డు ప్రమాదాలు :

### ఒకే వారంలో నలుగురి మృతి

వరంగల్, ఫిబ్రవరి 15:

శుక్రవారం ఎనిమిదవ తేదీ మధ్యాహ్నం కమ్మరి కార్యాలయం నుండి కరీంనగర్ వైపుకు వెళ్తున్న ఇంపాలా కారు ఢీకొనగా శ్రీ కె. మార్కండేయ (20) అనే వ్యక్తికి తీవ్రంగా గాయాలు తగలగా ఆసుపత్రిలో చేర్చారు. అక్కడ అతను మరణించినట్లు మరో వ్యక్తికి గాయాలు తగిలినట్లు పోలీసులు తెలియజేశారు.

రాయపర్తి మండలంలో నవీ పరకాల నాడు కోళ్ళ పర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ మాడూరి నరసింహారావు గారి పేరు మీద ఏర్పాటు చేసిన ట్రస్టు ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఆటోరిక్షా యూనియన్ ఆధ్వర్యంలో ఆటోరిక్షా కార్మికుడు శ్రీ ఎం. శంకరయ్య మరణం కారణంగా ఆయన కుటుంబానికి ఆర్థికసాయం అందించారు. [హి.స.]

### డిగ్రీ కళాశాల విద్యార్థుల సమ్మె

వరంగల్, ఫిబ్రవరి 15:

కామర్స్ బ్యాచ్ విద్యార్థులు ఫీజు చేయాలని కోరుతూ అనిశ్చితంగా వరంగల్ డిగ్రీ కళాశాల విద్యార్థులు తరగతి గదులకు తాళాలు వేసి సమ్మె ప్రారంభించారు.

ప్రిన్సిపాల్, సిబ్బంది అందరూ వెళ్ళిపోయారు. ఉన్న బ్యాచ్ విద్యార్థులు మాత్రం తరగతి గదులు వేసి, పాఠాలు నడుపుతున్నారు. ఇప్పటికే ఫీజు చెల్లించిన విద్యార్థులు, ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు.

### రూ 2 కోట్లతో అగ్గిపెట్టెల కర్మాగారం

వరంగల్, ఫిబ్రవరి 15 :

అగ్గిపెట్టెల తయారీ కర్మాగారానికి భారీ గ్రామీణ పరిశ్రమల బోర్డు రెండు కోట్ల రూపాయలు కేటాయించినట్లు బోర్డు వీస్ చైర్మన్ అధికారి శ్రీ ఎస్. కృష్ణమూర్తి ఇక్కడ తెలియచేశారు.

బోర్డు చైర్మన్ శ్రీ రామచంద్రారెడ్డి అధ్యక్షతన బోర్డు నాలుగవ ప్రాంతీయ సమావేశం జరిగింది.

ఆంధ్రా బ్యాంకు అందజేసిన 2.5 లక్షల రూపాయలతో 149 మంది వృత్తి పనివారులకు శ్రీ రెడ్డి పంపిణీచేశారు.

వరంగల్ జిల్లాలో ఇంకనూ 600 మంది వృత్తి పనివారులకు 0.5 లక్షల రూపాయలు పంపిణీచేస్తున్నట్లు శ్రీ కృష్ణమూర్తి తెలిపారు.

సమావేశంలో కార్యనిర్వాహక శ్రీ ఎం. జగన్నాథం, సమావేశాన్ని శ్రీ బలరాంరావు పాల్గొన్నారు. [హిం]

### డిగ్రీ కళాశాల విద్యార్థుల సమ్మె

వరంగల్, ఫిబ్రవరి 15:

కామర్స్ బ్యాచ్ విద్యార్థులు ఫీజు చేయాలని కోరుతూ అనిశ్చితంగా వరంగల్ డిగ్రీ కళాశాల విద్యార్థులు తరగతి గదులకు తాళాలు వేసి సమ్మె ప్రారంభించారు.

ప్రిన్సిపాల్, సిబ్బంది అందరూ వెళ్ళిపోయారు. ఉన్న బ్యాచ్ విద్యార్థులు మాత్రం తరగతి గదులు వేసి, పాఠాలు నడుపుతున్నారు. ఇప్పటికే ఫీజు చెల్లించిన విద్యార్థులు, ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు.

### త్రిపురా ఉపజాతి జుంబా ఎం.ఎల్.ఏ. ల రాజీనామాకు పిలుపు

అగర్తలా, ఫిబ్రవరి 15:

త్రిపురా శాసనసభలో త్రిపురా ఉపజాతి జుంబా సమితి శాసనసభ్యులందరినీ రాజీనామా చేయమంటూ ఆ పార్టీ కార్యవర్గం ఆదేశించింది.

13 మంది సభ్యులతో ఏర్పడిన ఈ పార్టీ కార్యవర్గం ఈ మేరకు ఒక తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది. పార్టీ సంఘటనా కార్యదర్శి శ్రీ దేవప్రసాద్ తీర్మానాన్ని విలేకరులకు తెలియజేశారు. శాసనసభలో ఈ పార్టీ ఒకటే ప్రతిపక్షం. 60 మంది సభ్యులు గల అసెంబ్లీలో దీని బలం నాలుగు.

వారణాసి, ఫిబ్రవరి 13 :

అఖిలభారత యువజనతాపార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి శ్రీ రామ్‌జీ ద్వివేదీ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు. [హి.స.]

### నక్సలైట్ల చేతుల్లో పోలీసు అధికారి మృతి

ఇంఫాల్, ఫిబ్రవరి 15 :

సాగోల్ బుంగ్ వద్ద పాయుధపాణులై కొందరు నక్సలైట్లు పోలీసు వానుపై దాడి చేసి తుపాకులు కాల్చగా ఒక పోలీస్ అధికారి చనిపోయాడు. మరోముగ్గురు పోలీసులకు తీవ్రంగా గాయాలు తగిలాయి.

### వివాహాలు

ఆంధ్రపత్రిక హైదరాబాద్ కార్యాలయంలో ఉపసంపాదకుడు చి. జె. రాధాకృష్ణ వివాహం శ్రీ రాజవోలు వెంకటమల్లారావు కుమార్తె చి. సౌ. ఇందిరతో ఫిబ్రవరి 13 శుక్రవారం రాత్రి ఒంటిగంటకు చిక్కడపల్లి లోని కోదండరామ ధ్రువిడ సంఘం కల్యాణ మండపంలో వైభవోపేతంగా జరిగింది. బంధుమిత్రులు, పలువురు పెద్దలు నవదంపతులను ఆశీర్వదించారు.

శ్రీ మండా వెంకటరమణారావు కుమార్తె చి. సౌ. పార్వతి వివాహం శ్రీ కె. ఆర్. శర్మ కుమారుడు చి. సూర్యనారాయణరావుతో ఫిబ్రవరి 14, శనివారం ఉదయం తిలక్ రోడ్ ఆంధ్ర సారస్వత పరిషత్ హాలులో వైభవోపేతంగా జరిగింది. బంధుమిత్రులు పలువురు పెద్దలు వచ్చి వధూవరులను ఆశీర్వదించారు.

డాక్టర్ వెల్మంకి నాగభూషణం కుమారుడు చి. వెంకటకృష్ణప్రసాద్‌కు, శ్రీ గొట్టిపాటి వెంకటేశ్వరరావు కనిష్ఠ కుమార్తె చి. నీరజతో విజయవాడ మొగల్రాజపురం వధూ కల్యాణ మండపంలో వైభవంగా వివాహం జరిగింది. పురప్రముఖులు, పలువురు పెద్దలు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

కున్నా భరితం లేకుండా పోయిందనీ, విద్యాశాఖ డైరెక్టరును కలిసి వివరించగా వారం రోజులలోగా లెక్చరర్‌ను నియమిస్తామని హామీ ఇచ్చి నెలలు గడిచినా పరిస్థితి శూన్యమని విద్యార్థులు తెలిపారు.

ఇటీవల కళాశాల వార్షికోత్సవానికి వచ్చిన విద్యామంత్రి కళాశాలను గట్టెక్కించవలసి ఉందని వ్యాఖ్యానించారనీ, కళాశాలకు స్వంత భవనం గానీ, గ్రంథాలయం, కనీస సౌకర్యాలు, సరిపడ తరగతి గదులు లేవని వారు తెలిపారు.

త్వరగా కామర్సు లెక్చరర్‌ను నియమించి పాఠాలు జరిగేలా చూడాలని పరీక్షలు కూడా దగ్గరకు వచ్చాయని వారు అన్నారు. ]హి.స. [

మీ అభిమాన గడియారానికి అనుకూలమైన చోటు



హెచ్ ఎమ్ టి వాచ్ షోరూం

మీ హృదయాన్ని మీరగొన్న హెచ్ ఎం టి వాచ్ ఏది ? అది మీ నగరంలోని హెచ్ ఎం టి వాచ్ షోరూంలో చోటుచేసుకుంది. రండి. ఎన్నుకోండి. మీ నగరంలోని హెచ్ ఎం టి షోరూం చిరునామా :

హెచ్ ఎం టి వాచ్ సేల్స్ అండ్ సర్వీస్

ఎ-1, 174, నిజాం దక్కిణ ఫ్యాక్టరీ బిల్డింగ్స్

పత్తేమైదాన్ రోడ్, హైదరాబాదు 500 004

పనివేళలు :

మామూలు రోజుల్లో వగలు 9.00 నుండి 1.00 వరకు 1.30 నుండి 5.00 వరకు

శనివారాల్లో వగలు 9.00 నుండి 12.30 వరకు

ఆదివారం శెలవు.

వాచ్ డివిజన్

మీ సేవకానికి సమయాన్ని సూచించువారు.

ఫ్యాక్టరీలు: బెంగళూరు (I & II), శ్రీనగర్, తుంకూరు

హెచ్ ఎం టి వాచ్‌లు

మీ కోరికకై సరీక్షిస్తూ సంతోషం

మా గడియారాల శ్రేణితో ప్రతిక్షణం.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక చదవండి

ఈ యుగంలో సూపర్ సేల్! స్వల్పకాలం మాత్రమే!!

NATIONAL SALES & EXHIBITION BIG TEXTILES SALE

SUITINGS*SHIRTINGS*SAREES*BED SHEETS
PILLOW COVERS*READYMADE GARMENTS

ఈ రోజు ప్రత్యేక ఆఫరు

| | |
|---|---|
| బాంబే డయింగ్ మిల్స్ టవలింగ్ క్లాత్ మాత్రం. | 1—60. |
| " " " క్లాత్—షైట్ రంగు దిండు మాత్రం. | 4—75. |
| " " " " పాలిస్టర్ డబుల్ బెడ్‌షీట్లు మాత్రం | 45—00. |
| " మిల్స్‌క్లాత్ వైట్ బెడ్‌షీట్ మాత్రం. | 7—20. |
| " " " క్లాత్ డన్‌లప్ తలదిండు మాత్రం | 6—20. |

బాంబే మిల్సు లేటెస్ట్ ప్రింటెడ్ చీరలు రు. 39 నుండి రు. 135 వరకు

| | ఒరిజినల్ రు. | శనాలిబస్. రు. |
|---|---|---|
| పాలిస్టర్ టెరిన్ సూట్లింగ్స్. | 85—00 | 45—00 |
| టాప్ డై పాలిస్టర్ సూట్లింగ్స్ | 82—00 | 45—00 |
| 100శాతం టెరిన్ బెంగాల్స్ మిల్స్‌సూట్లింగ్స్ | 115—00 | 60—00 |
| స్టాలియన్ బియూటీ టెరిన్ సూట్లింగ్స్ | 140—00 | 90—00 |
| శ్రీరామ్ మిల్స్ టెరిన్ సూట్లింగ్. | 130—00 | 75—00 |
| 65 X 35 పోలో షర్టింగ్స్ | 22—00 | 12—00 |
| 100% పాలిస్టర్ షర్టింగ్స్ | 42—00 | 20—00 |
| టి. టి. ఎస్. టి. టి. ఎస్. పెక్కులైజడ్ షర్టింగ్స్ | 40—00 | 24—00 |

హరిలాల్ అండ్ సన్స్

లకిడీకా పూల్ హైదరాబాద్

సమయము ఉ. 10 గంటల నుండి రాత్రి 8—30 గంటల వరకు.

భారత జనాభా వివరాలు - 1981

ఫిబ్రవరి 9 నుండి
మార్చి 5, 1981 వరకు

జనాభా వివరాలు సేకరించేవారు ఈ సమయంలో ఇంటింటికీ వెళ్ళి ప్రధానంగా ఈ వివరాలు తెలుసుకుంటారు :

పేరు, ఇంటి పెద్దతో బాంధవ్యము, ఆడ/మగ, వివాహిత/అవివాహిత, మాతృభాష, తెలిసిన మరి రెండు భాషలు, మతము, షెడ్యూల్డు జాతులు, షెడ్యూల్డు తెగలకు చెందినవారా? అక్షరాస్యత, బడి/కళాశాల చదువు, చేస్తున్న పని వివరాలు మొదలగునవి.

ఎన్నిక చేసిన ప్రాంతాలలో, అంతక్రితం నివసించిన చోటు, అక్కడ ఎంత కాలం ఉన్నది, అక్కడినుండి ఎందువలన తరలి వెళ్లినది, వివాహిత మహిళలయితే వారి సంతానం గురించి వివరాలు సేకరిస్తారు. వసతి పరిస్థితులు, వంచినీటి వసతి, మరుగుదొడ్లు, విద్యుచ్ఛక్తి, మొదలగు సదుపాయాలు గురించికూడా ఎన్యూమరేటర్లు అడుగుతారు.

ఎన్యూమరేటర్లు సేకరించిన వివరాలను గుప్తంగా ఉంచుతారు.

జనాభా వివరాలు ఫలప్రదమయ్యేందుకు సంపూర్ణ సహకారం అవసరం. మీవుమ్మలను కలసే జనాభా వివరాల సేకరణదారులతో పూర్తిగా సహకరించండి. ఇంట్లో ప్రతి ఒకరినీ జనాభా లెక్కలలో చేర్చేట్టు చూడండి.

సెన్సస్ కమిషనర్ ఆఫ్ ఇండియా.

Davp 80/392

# మంచినీటి ఎద్దడి నివారణకై సర్పంచుల తీవ్ర ఆందోళన

మోటాడ, ఫిబ్రవరి 16:

ఈనెల 9వ తేదీన ఇక్కడ జరిగిన పంచాయతీ సమితుల సమావేశంలో కలెక్టర్ సరిగా మంచినీటి సమస్యపై ప్రజలు పడుతున్న బాధలను అర్థం చేసుకోకుండా మాట్లాడారని సర్పంచులు తమ ఆందోళనను వ్యక్తం చేశారు.

మంచినీటి కరువు నివారణకై 100 గొట్టపు బావులను కేటాయించాలని వారు ప్రభుత్వానికి విన్నవించి, సమితి ప్రముఖులు మంచినీటికై కేటాయించిన 40 గొట్టపు బావులు సరిపోవని, అదనపు 100 బావులు మంజూరు చేయాలని వారు కోరారు.

కొంతమంది సర్పంచులు తమ మోటాడ తాలూకాలో నీళ్ళు లేవని, ఇక్కడ ప్రజలు తమ బాధలు తీర్చడం లేదని ఆరోపించారు.

ఈ సమస్యలన్నింటిపై సమితి సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టరు శ్రీ కె. యస్. రామ్మోహన్ రావు సర్పంచులు కూడా ఎండిపోయే స్థితిలో ఉన్నారని చెప్పారు.

243 చెరువులలో కూడా అనంతపురం జిల్లా లేదని నీటి క్రింద సాగు అత్యల్ప వంటలు సాగు అవుతున్నవి అక్కడ కూడా లేదని, మొక్కజొన్న గత సంవత్సరం 2250 హెక్టార్లలో వేయగా ఈ సంవత్సరం 8.23 హెక్టార్లలో వేయడం జరిగిందని, గోధుమ పంట క్రితం సంవత్సరం 258 హెక్టార్లు భూమిలో వండించగా ఈ సంవత్సరం కేవలం 35 హెక్టార్ల భూమిలోనే వండిస్తున్నట్లు ఆయన చెప్పారు.

వర్షాకొరత రుణాల క్రింద రైతులకు 54,000 రూపాయలు కేటాయించినట్లు శ్రీ అలీ చెప్పారు.

మంచినీటికి కటకటలాడుతున్న గ్రామాలలో ప్రస్తుతం మంజూరు అయిన 40 గొట్టపు బావులు త్రవ్వించడం జరుగుతుందని శ్రీ రాజ్యారావు చెప్పారు. అయితే గొట్టపు బావులు నిర్మించే అధికారులు అని త్రవ్వే ముందు ముందుగా ఆయా సమితి ఆధికారులను కలుసుకుని సంప్రదిస్తే ప్రజలకు అవసరమున్న ప్రాంతంలో ఆ బావులను త్రవ్వడానికి వీలవుతుందని ఆయన సలహా ఇచ్చారు.

ఈ విషయాల నిర్వహణలు తగు శ్రద్ధ కేటాయించి త్రుడే ప్రజలకు మంచినీటి సమస్య తీరుతుందని ఆయన కోరారు.

## కరీంనగర్ జిల్లా

### కరీంనగర్‌లో బస్సుల నిలిపివేత

కరీంనగర్ పట్టణంలో ఈనెల 9వ తేదీన జరిగిన బాంబు పేలుడు సంఘటనలో ఉపయోగించిన సైకిల్ ఎవరిదో తెలియకపోవడం వల్ల ఆ సైకిల్ ఎవరిదో తెలుసుకోవడానికి పోలీసు అధికారులు ఆ సైకిల్ ఎవరిదో తెలుసుకోవడానికి ఈ రోజు ఉదయం 10 గంటల వరకు బస్సులు నిలిపివేశారు. ఈ సమయంలో ఎవరూ రోడ్డుపైకి రాకపోవడం వల్ల ఆ సైకిల్ ఎవరిదో తెలుసుకోవడానికి పోలీసు అధికారులు ఈ చర్యకు పూనుకున్నారు.

ఈ సమస్యలన్నింటిపై జిల్లా సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టరు శ్రీ కె. యస్. రామ్మోహన్ రావు సమస్యలన్నింటిని సర్పంచులు తమ బాధలు తెలిపారు.

తర్వాత పోలీసులు బస్సులను కోరడంతో మళ్ళీ మామూలుగా బస్సులు నడిచాయి.

### కొండగట్టులో రక్షిత మంచినీటి సరఫరా

కరీంనగర్ జిల్లా మెట్‌పల్లి తాలూకా కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో అంబరూపాలు అనుభవించి నిర్మించిన రక్షిత మంచినీటి సరఫరా పథకాన్ని కలెక్టరు శ్రీ వి. కిష్టయ్యగారు ఈనెల 7వ తేదీన ప్రారంభోత్సవం చేశారు.

ఈ పథకాన్ని జిల్లా సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టరు శ్రీ కె. యస్. రామ్మోహన్ రావు ప్రారంభించారు.

కొన్ని లైసెన్సు బస్సులు బిడి బీడీ రూపాయలు మంజూరు అయినవని చెప్పారు.

దేవస్థానం వరకు రోడ్డు నుండి తారు రోడ్డు వేయించాలని దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యులు జిల్లా కలెక్టరును కోరగా, జిల్లా కలెక్టరు కూడ వీరు కోరారు. జిల్లా వివిధ తాలూకాలలో గమ్మె జరుగుతున్నట్లు శ్రీ బాలాజీ తెలిపారు. ఇది ఇలా ఉండగా ఈ గమ్మె వల్ల దాదాపు లక్షమంది బీడి కార్మికులు నిరుద్యోగులైనారు. వీరిలో 45 వేల మంది స్త్రీలు. (హి.స.)

### బావిలోపడి యువతి మృతి

కరీంనగర్ జిల్లా చొప్పదండిలో 14 సంవత్సరాల వయస్సు కల వాంపల్లి ఎల్లమ్మ అనే యువతి బావిలో పడి మృతి చెందినట్లు సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ వరదాచారి తెలిపారు.

ఎల్లమ్మకు మతి స్థిమితం లేదని, ఆ పరిస్థితులలోనే ఆమె మరణించిందని ఆయన చెప్పారు.

### కళాశాల సిబ్బంది, విద్యార్థులు రిలే నిరాహారదీక్షలు

కరీంనగర్ జిల్లా, జమ్మికుంటలో ఆదర్శ కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు రిలే నిరాహార దీక్షలు ఈనెల 5 నుండి చేస్తున్నారు. కళాశాలను తక్షణము ప్రభుత్వ పరము చేయాలని యాజమాన్యాన్ని విన్నవించుకుంటున్నారు.

విపత్తు వస్తువులకు వెళ్లిన 52 ప్రత్యేక పరిషత్ సభ్యులు 300 మంది కార్యకర్తలు పని చేస్తున్నారు.

సర్వశ్రీ ఎం. శ్రీనివాస్ రెడ్డి [శిక్షకులు] బి. సత్యనారాయణ [స్టోర్కీపర్] పి. హనుమంతరావు [స్టాక్‌మెన్] పి. హనుమంతరెడ్డి [విద్యార్థి] పి. బాబ్జీ [విద్యార్థి]

యూనివర్సిటీ విద్యార్థులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, అప్పుడు కేసులు బనాయించి అరెస్టులు చేయిస్తున్నారని వారు ఆరోపించారు. వారి మనస్సు విద్యార్థులపైనే నిరసన పోరాటం సాగిస్తామని అంటున్నారు.

### అటవీశాఖ అధికారుల దాడి: కలప స్వాధీనం

జగిత్యాల, ఫిబ్రవరి 14:

జగిత్యాల అటవీ శాఖ రేంజ్ పరిధిలోని పలు గ్రామాల్లో దాడులు జరిపి స్థానిక అటవీశాఖ అధికారులు దాదాపు 10 వేల రూపాయల విలువ గల కలపను స్వాధీనం చేసుకున్నారు.

### పశువుల ఆస్పత్రులకు కంపౌండర్ల నియామకానికి వినతి

జగిత్యాల, ఫిబ్రవరి 14:

పశువుల ఆస్పత్రులలో కంపౌండర్లను నియమించాలని పెట్‌పల్లి సమితి పంచాయతీ సంఘం ఒక తీర్మానంలో ప్రభుత్వాన్ని కోరింది.

ఒక పశువుల అనుపత్రి పరిధిలో దాదాపు 10 గ్రామాలు ఉండడం వల్ల ఆసుపత్రిలోని డాక్టరు ఏ ఒక్క గ్రామంలోనికి వైద్యానికి తగిన న్యాయం చేకూర్చలేక పోతున్నారని, కనీసం కంపౌండర్‌ని అయినా నియమించక పోవడం విచారకరమని సర్పంచులు విమర్శించారు.

ఎనిమిది క్రోశీమీటర్ల పరిధిలో ఒక అనుపత్రి లేదా శైల్‌స్టేర్ విభాగం ఉండాలన్న ప్రభుత్వ నిబంధనను పశు సంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టరు తెలియజేశారు.

రబీ పంటకాలానికై మెట్‌పల్లి సమితిలో 1600 హెక్టార్ల లక్ష్యానికి మారుగా 962 హెక్టార్లలో ఎరి, మొక్కజొన్న 35 హెక్టార్లు, జొన్న 15, వేరుశెనగ 64, గోధుమ 32 హెక్టార్లలో వేసినట్లు అధికారులు తెలిపారు.

మామిడి ధాన్య లవిగుబడి అధికం చేసే వివిధపథకాల క్రింద వేరుశెనగ పంటకు రెండు లక్షల 25 వేల రూపాయల రుణాన్ని కేటాయించగా లక్ష్యం 24 వేల రూపాయలను మాత్రమే ఇచ్చారని తెలిపారు.

వేరుశెనగపంట తెలంగాణ నివారణకు ఖర్చులో 50 శాతం పట్టిసీమ ఇచ్చారనికి లక్ష్య 88 వేల రూపాయలు కేటాయించగా కేవలం నాలుగువేల మాత్రమే రైతులు వినియోగించుకున్నారు.

విపత్తు వస్తువులకు వెళ్లిన 52 ప్రత్యేక పరిషత్ సభ్యులు 300 మంది కార్యకర్తలు పని చేస్తున్నారు.

సర్వశ్రీ ఎం. శ్రీనివాస్ రెడ్డి [శిక్షకులు] బి. సత్యనారాయణ [స్టోర్కీపర్] పి. హనుమంతరావు [స్టాక్‌మెన్] పి. హనుమంతరెడ్డి [విద్యార్థి] పి. బాబ్జీ [విద్యార్థి]

యూనివర్సిటీ విద్యార్థులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, అప్పుడు కేసులు బనాయించి అరెస్టులు చేయిస్తున్నారని వారు ఆరోపించారు. వారి మనస్సు విద్యార్థులపైనే నిరసన పోరాటం సాగిస్తామని అంటున్నారు.

### అటవీశాఖ అధికారుల దాడి: కలప స్వాధీనం

జగిత్యాల, ఫిబ్రవరి 14:

జగిత్యాల అటవీ శాఖ రేంజ్ పరిధిలోని పలు గ్రామాల్లో దాడులు జరిపి స్థానిక అటవీశాఖ అధికారులు దాదాపు 10 వేల రూపాయల విలువ గల కలపను స్వాధీనం చేసుకున్నారు.

ఎమ్మిగనూరులో శ్రీ నీలకంఠేశ్వరస్వామి మహోత్సవాల సందర్భంగా "వాంశ్చంద్రుడు" నాటకంలో నటించిన శ్రీ ఎం. అల్లాబక్షకు డా॥ నదీముల్లా సన్మానించినప్పుడు తీసిన చిత్రం. ఎడమప్రక్క తహశీలుదారు శ్రీ రామచంద్రరావు కూడా వున్నారు.

# కృష్ణా-గోదావరి డెల్టాలో శంఖాలు, పగడాలు లభ్యం

కలకత్తా, ఫిబ్రవరి 14:

కృష్ణా—గోదావరి నదుల మధ్య గల డెల్టా ప్రాంతంలోని ఘుకలోను, పుట్టీలోను పగడాలు, శంఖాల తునకలు కనుపించినట్లు జియోలాజికల్ సర్వే విభాగం ఒక ప్రకటనలో తెలుపుతున్నది. సర్వే శాఖ, జాతీయ సముద్ర గర్భ విషయాల అధ్యయన కేంద్రం సమష్టిగా 1980 గవేగోని" పరిశోధనా నౌకలో తిరుగుతూ ఈ విషయాలు తెలుసుకున్నాయి. సున్నపుకు కొన్నిచోటనకలు, ముక్కలు సేకరించారు. అక్కడ అక్కడ నీటిలో బాగా లోతుగా వుండేచోట జలాన్ని సేకరించింది. సుమారు 8,800 చ. కి.మీ. ప్రాంతంలో ఈ పరిశోధన జరిగింది. 61 కేంద్రాలనుంచి నమూనాలు సేకరించారు.

సర్వే శాఖ బృందంలో 9 మంది ఉన్నారు. శ్రీ ఎస్. కె. బందోపాధ్యాయ అధ్యక్షుడు వహించారు. సముద్ర గర్భ విషయాల అధ్యయన కేంద్రం బృందానికి శ్రీ ఎం. జి. ఎ. పి. సెట్టి నాయకత్వం వహించారు. ఇందులో 10 మంది సభ్యులున్నారు.

కడప లేదేసర్ బ్యాసైట్ ఖనిజం ఎక్కువగా కనుపించినదని సర్వే శాఖ వెల్లడించింది. శాస్త్రవేత్తలు శ్రీ కె. కె. ముఖర్జీ, శ్రీ పి. సేన్, శ్రీ డి. కె. సంత్రా 15 మీ. లోతుగా పొలలో ఈ ఖనిజ పుష్కలాలు కనుగొన్నారు. జియో కెమికల్ శాంపుల్స్‌ను 9.05 కి.మీ. ప్రాంతంలో సేకరించారు. వాటిని ప్రస్తుతం విశ్లేషించి చూస్తున్నారు.

### ద్విబాఘర్ నుంచి రేడియో పసారాలు మళ్ళీ ప్రారంభం

గౌహతి, ఫిబ్రవరి 14:

ద్విబాఘర్ ఆకాశవాణి కేంద్రం తిరిగి పని చేయడం ప్రారంభించింది. గురువారం సాయంత్రం 4—50 నుంచి మళ్ళీ ప్రసారాలు ప్రారంభమయినాయి.

ఖదవాడు అక్కడ బాంబు పేలుడు సంభవించి 100 కిలో వాట్ల ట్రాన్స్మిటర్ దెబ్బతినడంతో ప్రసారాలు 11 గంటలసేపు ఆగిపోయాయి.

### పశుగ్రాస రవాణా బదులు పశువులతరలింపు

నల్గొండ, ఫిబ్రవరి 14:

నల్గొండ జిల్లాలో కరువు నివారణ పనులకు మంజూరుచేసిన రు. 1.20 కోట్లలోను రు. 75 లక్షలు ఖర్చు చేయడం జరిగిందని, మిగతాది పశుగ్రాసం కొనడం వలన యోగించటం జరుగుతుందని గిరిజన సంక్షేమ శాఖ సహాయమంత్రి శ్రీ రవీంద్రనాయక్ తెలియజేశారు.

సుమారు 5 వేల పశువులను నాగార్జున సాగరం మట్టుపట్ల మేతకు ఎదడానికి ఇంకా ఎక్కువ పశువులను మామూలుగా అడవులకు చేర్చాలని, పశుగ్రాస రవాణా కంటే ఇదే లాభసాటిగా ఉంటుందని ఆయన అన్నారు.

రైల్వేలైనుపని టిమిగర్ నల్గొండ వరకు పూర్తి అయిందని జిల్లా కలెక్టరు చెప్పారు. జాంపాలెం కలెక్టరు శ్రీ హరిశంకర్ బ్రహ్మ పంచాయితీలో జరుగుతున్న పనులను గూర్చి వివరించారు.

నాగార్జునసాగర్ విద్య కళాశాలలో మంత్రి శ్రీ నాయక్ ప్రసంగించారు.

### వెనుకబడిన తరగతుల విద్యార్థుల ఇక్కట్లు

జోగిపేట, ఫిబ్రవరి 14:

వెనుకబడ్డ జోగిపేట కళాశాలలో చదువుకుంటున్న 550 మంది వెనుకబడినతరగతుల విద్యార్థులకు సంక్షేమ సంస్థేదు పథకాలు తిప్పివేయడం అధికారులు నిలుపివేయడం వల్ల వెనుకబడిన తరగతుల విద్యార్థిసంఘం అధ్యక్షుడు శ్రీ వి. రాజమల్లయ్య ఇక్కడ ఆందోళనం చేశారు.

జోగిపేట చాలా వెనుకబడిన ప్రాంతమని, ఇక్కడ బాలికల కళాశాల ఉందని, ఈ సంవత్సరం వెనుకబడిన తరగతుల పోస్టుమెట్రిక్ కోర్సుగా 12 సీట్లు కేటాయించారని, వీరికి కూడా విద్యాసంవత్సరానికి నెలకు అయిదు రూపాయలు ఫీజులు అయిన చెల్లించలేదని ఆయన తెలిపారు.

గతసంవత్సరం 31 సీట్లు ఉండగా ఈ సంవత్సరం 213 తగ్గించారు. అనేకమంది విద్యార్థులు ప్రభుత్వ హాస్టళ్లలో సీట్లు దొరుకుతాయన్న ఆశతో చదువుకోవడానికి రాజధానికో వెళ్లి అక్కడ జనాభాలో పేర్లు లేకపోవడంతో ఏంచేయాలో తెలియని అయోమయంలో పడి కొట్టుకుంటున్నారని చదువుకు మధ్యలో ఆపేస్తే చెప్పి చెప్పేశారేమోనని భయపడుతున్నారని ఆయన తెలిపారు.

ముఖ్యమంత్రి వెనుకబడిన తరగతుల విద్యార్థుల కిచ్చిన వాగ్దానాలను అమలు పరచాలని, హాస్టళ్లలో బి. సి. విద్యార్థుల సీట్లు పెంచాలని శ్రీ రాజమల్లయ్య విజ్ఞప్తి చేశారు.

విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సత్వర చర్యలు గైకొనాలని కూడా ఆయన కోరారు. (హి.స.)

### కేసరెడిపల్లెలో నీటి ఎద్దడి

పరంగర్, ఫిబ్రవరి 14:

పరంగల్ జిల్లా చేర్యాల తాలూకా కేసరెడ్డిపల్లె గ్రామంలో రాత్రి వేళా ఉన్నందు వల్ల నీటి సౌకర్యం లేదని, దాదాపు రెండు కిలోమీటర్లు దూరం వెళ్లి తెచ్చుకోవలసి వస్తున్నదని గ్రామప్రజలు తెలియజేశారు.

గ్రామానికి శాశ్వత ప్రాతిపదికన రక్షిత నీటిపథకం పథకం చేపట్టాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గ్రామానికి బస్సు సౌకర్యం కూడా లేదనీ, మూడు వేల మంది జనాభా గల పంచాయితీ ఉన్న దృష్ట్యా బస్సు సౌకర్యం కలిగించాలని వారు కోరారు. (హి.స.)

### బరోడాలో ప్రశాంతత

బరోడా, ఫిబ్రవరి 14:

బరోడాలోను, తదితరచోట్ల శాంతి స్థితి ప్రశాంతంగానే వుంది. గత రాత్రి రాళ్ళు విసురుతూ దీపపు సంపుపై బరోడా పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు. "బరోడ బంద్" సందర్భంగా ఇది గత గురువారం అహ్మదాబాద్‌లో విన్న పోలీసులు సంపుపై కాల్పులు జరపగా ఏడు యువకులు మరణించారు.

# నగరంలో నానాటికి దిగజారిపోతున్న ట్రాఫిక్ పరిస్థితులపట్ల ఆందోళన

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, ఫిబ్రవరి 15:

వీరోజుకారోజు దిగజారుతున్న హైదరాబాద్ ట్రాఫిక్ పరిస్థితుల పట్ల "మహానగరంలో ట్రాఫిక్ పై జరిగిన జాతీయ గోష్ఠి తీవ్ర ఆందోళన ప్రకటించింది.

హైదరాబాద్ చిరకాలంగా విశ్వనగరానికి గురవుతున్నదని, ఇలాగే పరిరక్షిస్తూపోతే కొనసాగితే పరిస్థితి చేజారిపోవచ్చునని గోష్ఠి హెచ్చరించింది.

నగరాలలో సినిమా థియేటర్లు, పలు అంతస్తుల భవనాలు నిర్మించడానికి అనుమతి ఇచ్చే విషయంలో బయటివారు రాజకీయనాయకులు) ఒత్తిళ్ళు చెయ్యకపోవడాన్ని కూడా గోష్ఠి గర్హించింది. పలు అంతస్తుల భవనాలలో తగిన పార్కింగ్ స్థలం కాని, పార్కింగ్ స్థలం కాని వుండదని, ఇట్టి భవనాలపై కొంతకాలం నిషేధం విధించాలని వక్తలు అభిప్రాయపడ్డారు.

గోపీ కి ఢిల్లీ అభివృద్ధి సంస్థ, ప్లానింగ్‌కమిషన్, మద్రాసు ఐ. ఐ. టి. నుంచి రవాణా సంస్థలు, ఇంజనీరింగ్ కళాశాలల నుంచి ప్రతినిధులు హాజరయినట్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి. వి. పవిత్రన్ శనివారం ఇక్కడ విలేఖరులకు చెప్పారు.

ట్రాఫిక్‌సమస్య పరిష్కారానికి పలుసంస్థల బదులు ఒకే ప్రధానసంస్థ అవసరమని గోష్ఠి సిఫార్సు చేసింది. బయటి ఒత్తిడి, ఒత్తిళ్ళు లేకుండా ముఖ్యమంత్రి ఈసంస్థకు అధిపతిగా వుండాలని, తక్షణ కార్యక్రమాలు అమలుకావాలని. ఒకే టి, తగిన సిబ్బంది కేటాయించాలని కూడా సూచన చేశారు.

రోడ్లపై ఆటో. టి. సి. వాహనాల సంఖ్య పెంచ బదులు, మద్రాసు, బొంబాయిలతో సమానంగా బస్సుల సంఖ్య పెంచినపక్షంలో పనిచేసే రవాణాసమస్య కొంతవరకు క్రమబద్ధీకరించవచ్చని, ప్రజల రవాణాసమస్య ఎలక్ట్రిక్ రైళ్ళ ప్రవేశపెట్టాలని గోష్ఠి అభిప్రాయపడింది.

ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి నగరంలో రెండు పద్ధతులు అవలంభించాలని, మొత్తం నగరానికి సంబంధించి మరో 20 నిర్మాణ ప్లాన్ ప్రణాళిక తయారు చేసి, పని ప్రారంభించాలని, రెండవ పద్ధతి మేరకు తక్షణ కార్యక్రమాలు కూడా చేపట్టాలని శ్రీ పవిత్రన్ చెప్పారు.

ఇప్పటికే ప్రణాళికలో భాగంగా అక్షణ వ్యయక్రమాలు పూర్తయినవి, కొన్ని ముఖ్యమైన ప్రాంతాలు మాత్రమే ఎన్నుకొని, తక్షణంగా వాటిని మెరుగుపర్చడానికి అధిక ప్రయత్నాలు చేయాలని ఆయన అన్నారు.

సమగ్ర పథకాలు రూపొందిస్తే, బొంబాయి, కలకత్తా, మద్రాసు కేంద్ర ప్రభుత్వంతోపాటు ప్రపంచ బ్యాంకు లక్షిక సహాయం కూడా పొందవచ్చని చెప్పారు.

నగరంలోకి రాకుండా ఆరోగ్య నగర భవనము, సచివాలయం, పరిశ్రమలు నిర్మించడం, స్టేషన్లు ప్రత్యేకంగా ఏర్పాటుచేయడం, బస్ హార్బర్లు స్థాపన వంటి సూచనలు కూడా గోష్ఠిలో వచ్చినట్లని ఆయన తెలిపారు.

### పాక్ మాజీ ఆర్మీ కమాండర్‌కు 14 ఏండ్లు శిక్ష

ఇస్లామాబాద్, ఫిబ్రవరి 15:

పాకిస్తాన్ మాజీఆర్మీ కమాండర్ మేజర్ జనరల్ తాజుమహల్ హుస్సేన్ మాలిక్‌కు 14 ఏండ్లు కఠినశిక్ష విధించబడింది.

అధ్యక్షుడు శ్రీ జియాఉల్‌హక్ మిలిటరీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిపిన కుట్రలో ప్రమేయం పేటు కున్నందుకు ఈ శిక్ష విధించినట్లు రక్షణశాఖవర్గాల వారు చెప్పారు.

### రైతులకుకో—ఆపరేటివ్ బాంకు ఋణాలు

కాకినాడ, ఫిబ్రవరి 15:

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ65 కోట్లు రైతులకు రుణాలుగా ఇవ్వడానికి రాష్ట్ర సహకార కేంద్ర వ్యవసాయ బాంకు నిర్ణయించిందని మేనేజింగ్ డైరెక్టరు శ్రీ వి. నరసింహా రెడ్డి ఇక్కడ పత్రికల వారికి తెలియ జేశారు. ఈ 65 కోట్లలోను గత డిసెంబరు ఆఖరుకి రూ.33 కోట్ల రుణాలు వెల్లించినట్లు ఆయన చెప్పారు. 82 ఆర్థిక సంవత్సరానికి 70 కోట్లు ఇవ్వడానికి ఒక ప్రణాళికను బాంకు సిద్ధం చేసింది. 6వ పంచవర్ష ప్రణాళికలో రూ. 350 కోట్లు రైతులకు ఇవ్వడానికి కేటాయించబడిందని ఆయన వెల్లడించారు. ఈ బాంకు క్రింద 205 ప్రాథమిక బాంకులు చేస్తున్నాయి.

### గుజరాత్ శాసనసభ్యుని దారుణ హత్య

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 15:

గుజరాత్ శాసన సభ్యుడు శ్రీ టీకు భాయి పటేల్ భాయి పటేల్‌ను కాలావాడ్‌లో శుక్రవారంనాడు పారంగా హత్య చేసారు. ప్రభుత్వ వర్గాల వారు ఈ సంగతి తెలియ చేశారు.

శ్రీ పటేల్ వయసు 40 సంవత్సరాలు. ఇండిపెండెంట్లలో ప్రాగ్రెస్ గ్రూపుకు చెందినవారు. బాడీగార్డు పట్టి రాలాడ నిదోజపర్యంగంగాని ఆయన గుజరాత్ శాసన సభకు ఎన్నికయినారు.

ఆయన గాంధీనగర్‌కు ఇరువైపుల వాలాడ మధ్యగల అలంగ్ వద్ద దాడిచేసారు. వెంటనే ఆయనను ఆస్పత్రికి తరలించగా ఆయన అక్కడ మరణించారు.


సర్కార్స్ ఇంజినీరింగ్ కాలేజి

మచిలీపట్నం—521 001. ఎ.పి.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రప్రథమముగా స్థాపించబడి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వములచే బి.ఇ B.E., డిగ్రీకు సమానముగా రికగ్నయిజ్ కాబడిన ఎ.ఎం.ఐ.ఇ. (A.M.I.E.) పరీక్షలకు ఎగ్జామినేషన్ సీన్, ప్రాక్టికల్ ట్రయినింగ్ థియరీతో సహా ప్రత్యేక(Full Time) అధ్యాపకులచే సమగ్ర శిక్షణఇచ్చు ఫుల్‌డేటైం కాలేజి. కోర్సు మూడుసంవత్సరములు మాత్రమే. కమిషర్షిత ఇంటర్ ఎం.పి.సి. కొద్ది సీట్లు మాత్రమే. వెంటనే జాయిన్ కావలెను. డొనేషన్లు లేవు. ప్రాస్పెక్టస్ అప్లికేషను ఫారములకు ఐదు రూపాయలు ఎం.ఒ. చేయవలెను.

ఎస్. టి. జ్ఞానప్రకాశం, M.E., M.I.E., ప్రిన్సిపాల్.




## పాఠశాలలో పాంసకృత్తులు ఎక్కువగా ఉండే ఆహారం

పిఠాపురం, ఫిబ్రవరి 15

పప్పుని ఒలుపుకుండి మాంసకృత్తులు పుష్కలంగా ఉండే ఆహార పదార్థాన్ని తయారు చేయడానికి సాధ్యమైనంతలో పరిశోధనలు జరుగుతున్నాయి.

'స్పిరిట్' అనే పత్రికలో కొన్ని రకాల పప్పు గడ్డిలో మాంసకృత్తులు, కొవ్వు, ఖనిజాలు, 'బి' విటమిన్ సమృద్ధిగా ఉంటాయి. వీటితో మాంసకృత్తులు ఎక్కువగా ఉండే ఆహార పదార్థాన్ని తయారు చేయవచ్చును. లాహోరులోని పాకిస్తాన్ శాస్త్ర, పరిశ్రమల పరిశోధనా మండలి ప్రయోగశాలలో ఈ కొత్త ఆహారాన్ని ఎలుకలకు పెట్టి పరీక్షించారు.

అంతేకాకుండా ఈ పప్పుతో పాటు పిండి పదార్థం, పంచదార, పాలు వీటిని విడివిడి పంపిణీ చేయడం సులభం కూడా.

లాహోరులో పిల్లల ప్రాంతాలలోని పిల్లలకు కూడా పప్పుతో పరీక్షలు. ఈ ఆహారం తిన్న పిల్లల బరువు పెరగడమే కాకుండా రక్తంలో ఎర్రకణాలు, హెమోగ్లోబిన్ ఎక్కువయ్యాయి. దీనిని బట్టి ఈ ఆహారంలో మాంసకృత్తులు ఎక్కువగా ఉన్నట్టు రూఢి అయింది.

## పశువుల ఆస్పత్రులకు కంపౌండర్ల నియామకానికి వినతి

జగిత్యాల, ఫిబ్రవరి 14:

పశువుల ఆస్పత్రులలో కంపౌండర్లను నియమించాలని పెట్‌పల్లి సమితి పంచాయతీ సంఘం ఒక తీర్మానంలో ప్రభుత్వాన్ని కోరింది.

ఒక పశువుల అనుపత్రి పరిధిలో దాదాపు 10 గ్రామాలు ఉండడం వల్ల ఆసుపత్రిలోని డాక్టరు ఏ ఒక్క గ్రామంలోనికి వైద్యానికి తగిన న్యాయం చేకూర్చలేక పోతున్నారని, కనీసం కంపౌండర్‌ని అయినా నియమించక పోవడం విచారకరమని సర్పంచులు విమర్శించారు.

ఎనిమిది క్రోశీమీటర్ల పరిధిలో ఒక అనుపత్రి లేదా శైల్‌స్టేర్ విభాగం ఉండాలన్న ప్రభుత్వ నిబంధనను పశు సంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టరు తెలియజేశారు.

రబీ పంటకాలానికై మెట్‌పల్లి సమితిలో 1600 హెక్టార్ల లక్ష్యానికి మారుగా 962 హెక్టార్లలో ఎరి, మొక్కజొన్న 35 హెక్టార్లు, జొన్న 15, వేరుశెనగ 64, గోధుమ 32 హెక్టార్లలో వేసినట్లు అధికారులు తెలిపారు.

మామిడి ధాన్య లవిగుబడి అధికం చేసే వివిధపథకాల క్రింద వేరుశెనగ పంటకు రెండు లక్షల 25 వేల రూపాయల రుణాన్ని కేటాయించగా లక్ష్యం 24 వేల రూపాయలను మాత్రమే ఇచ్చారని తెలిపారు.

వేరుశెనగపంట తెలంగాణ నివారణకు ఖర్చులో 50 శాతం పట్టిసీమ ఇచ్చారనికి లక్ష్య 88 వేల రూపాయలు కేటాయించగా కేవలం నాలుగువేల మాత్రమే రైతులు వినియోగించుకున్నారు.

విపత్తు వస్తువులకు వెళ్లిన 52 ప్రత్యేక పరిషత్ సభ్యులు 300 మంది కార్యకర్తలు పని చేస్తున్నారు.

సర్వశ్రీ ఎం. శ్రీనివాస్ రెడ్డి [శిక్షకులు] బి. సత్యనారాయణ [స్టోర్కీపర్] పి. హనుమంతరావు [స్టాక్‌మెన్] పి. హనుమంతరెడ్డి [విద్యార్థి] పి. బాబ్జీ [విద్యార్థి]

యూనివర్సిటీ విద్యార్థులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, అప్పుడు కేసులు బనాయించి అరెస్టులు చేయిస్తున్నారని వారు ఆరోపించారు. వారి మనస్సు విద్యార్థులపైనే నిరసన పోరాటం సాగిస్తామని అంటున్నారు.